క్లుప్తంగా

భక్తితో గణపతి హోమం


గణపతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మ శాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి ఆలయంలో గణపతి హోమం చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనలు జరిగాయి. ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు మంత్రి ధర్మాన పరామర్శ


తాతబాబు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ మూకళ్ల తాతబాబు ఇటీవల అనారోగ్యంతో మెడికవర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయనను బుధవారం రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పరామర్శించారు. తాతబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం.వి.పద్మావతి ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత


నియమక పత్రాలు అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వారధులగా నిలుస్తున్న వలంటీర్లు మరింత పారదర్శకంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. అల్లివలస, అర్జునవలస, కొండములగాం పంచాయతీలో ఖాళీగా వలంటీర్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలను ఇన్‌చార్జి ఎంపీడీవో వి.ధనుంజయరావు, సాయికుమార్ బుధవారం అందజేశారు. వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మహంతి చినరామినాయుడు, గొర్లె అప్పలనాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, పిన్నింటి లక్ష్మంనాయుడు, మహంతి సత్యనారయణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ


జి.సిగడాం: సరితను పరామర్శిస్తున్న సాయికుమార్

జి.సిగడాం: ఎందువ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్క శశిభూషణనాయుడు కుమార్తె, నడిమివలస సచివాలయంలో మహిళా పోలీసుగా పనిచేస్తున్న సరితా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది. అలాగే అదే గ్రామానికి ఆర్టీసీ ఉగ్యోగి కింజరాపు జగన్‌మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరిని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ బుధవారం పరామర్శించారు. పరామర్శలో అబోతుల జగన్నాథం, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మంనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గొర్లె రాములు, గిడిజాల రమణ, నక్క కోటేశ్వరరావు ఉన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు


దంత పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గార: మండలంలోని కె.మత్స్యలేశం పంచాయతీ పరిధిలో బుద్ధా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు బుధవారం నిర్వహించారు. సాయి డెంటల్ కాలేజీ, యువ టూరిజం క్లబ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో దంత పరీక్షలను వైద్యులు బలివ మర్గారీట చేపట్టారు. తల్లిదండ్రుల అనుమతితో ఉచితంగా చికిత్స చేస్తామన్నారు. సర్పంచ్ బి.లలిత, పాఠశాల చైర్మన్ బి.ఎర్రన్న, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

నేటినుంచి హిందీ పక్షోత్సవాలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా గురువారం నుంచి 15 రోజులపాటు జాతీయ హిందీ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్టు హిందీ వికాస వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామకృష్ణారావు, నిరంజన్ ఖడంగా, ఉత్సవ కన్వీనర్ కొండవలస మధుసూదనరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి ప్రతిభ కలిగినవారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి


ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న తెప్పలవలస గ్రామస్తులు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. తెప్పలవలస గ్రామ సచివాలయంలో తెప్పలవలస పంచాయతీ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలతో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి, అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జగనన్న కుటుంబంలోనే వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు ఉన్నారని..వీరంతా కలిసి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తామని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో రోడ్డులు వేయకపోవడం వలనే ప్రస్తుతం రోడ్లు పాడైపోయావనే వాస్తవాన్ని ప్రజలకు వివరించాలన్నారు. టీడీపీ నాయకుల పెత్తనం, జన్మభూమి కమిటీల అరాచకం, గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన దోపిడిని ప్రజల్లోనికి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. చంద్రబాబు హయాంలో జరిగిన అవినీతి వలన ఎందరో అధికారులు, నాయకులు జైలు పాలవుతున్నారన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకి సంక్షేమ పథకాల నగదు జమవుతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వలంటీర్లు గ్రామాల్లో పార్టీలకతీతంగా పని చేసి జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ బియ్యం సకాలంలో ఇవ్వాలన్నారు. తదుపరి ఒక్కో కార్యకర్తను ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధిలో భాగమైన సీసీ రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలు, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కార్యకర్తలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సచివాలయం ద్వారా ఎటువంటి పనులు జరిగిన కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురికి మంజూరైన నూతన పింఛన్లను అందజేశారు. సమావేశంలో రణస్థలం జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, తెప్పలవలస పంచాయతీ నాయకులు బొమ్మలాట శ్రీరాములు, దన్నాన హరి, కొయ్య సోములరెడ్డి, చోడవరపు అచ్చియ్య, మీసాల గాంధీ, యాగాటి అప్పయ్య, బుడుమూరు యల్లారావు, దన్నాన క్రిష్ణ, అబోతుల సత్యం, వార్డు సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా మాస శివరాత్రి పూజలు


ప్రత్యేక అలంకరణలో ఉమారుద్రకోటేశ్వరస్వామి


ఉమాజఠలేశ్వరుడు


గౌరీపరమేశ్వరుడు


రాజరాజేశ్వరస్వామి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు శివాలయాలలో మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని ఏకాదశి వార రుద్రాభిషేకాలను చేపట్టారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేశారు. నక్కవీధిలో గల ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులు అశ్వనీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో స్వామివారికి నారికేళజలం జలంతో అభిషేకాలు జరిగాయి. పుష్పాలతో అలంకరణ చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గల బాదుర్లపేటలోని గౌరీపరమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎల్. రవికుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ త్రిపురసుందరీ దేవీ పీఠంలో గల రాజరాజేశ్వర స్వామికి అభిషేకాలు చేశారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మ, వాశిష్ట కార్తికేయశర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

దుస్తులు, కుట్టుమిషన్ అందజేత


నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేస్తున్న జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ సభ్యులు


పేదలకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ ఆధ్వర్యంలో నగరంలోని నిరుపేద మహిళకు కుట్టుమిషన్, పలువురి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. జైత్ర పేరిట జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ నిర్వహిస్తున్న వారోత్సవాలు బుధవారానికి నాల్గో రోజుకు చేరుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న 50 మంది నిరాశ్రయులకు భోజనం, దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రాజెక్టు చైర్ పర్సన్ శిరీష, చైర్మన్ ప్రవీణ్, కోశాధికారి ఎస్.ప్రవీణ్, జగదీశ్, శ్రీనివాస్, వెంకటేశ్, దామోదర్ గైనకాలజిస్ట్ మదనిక పోల, వ్యవస్థాపక అధ్యక్షుడు జేసీ దూసి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ


అంధ కళాకారులకు నిత్యావసర సరకులు అందజేస్తున్న జేసీఐ గ్రీన్‌సిటీ సభ్యులు

శ్రీకాకుళం అర్బన్: జేసీఐ గ్రీన్ సిటీ వారోత్సవాలలో భాగంగా బెహరా మనోవికాస కేంద్రంలో సుమారు 80 మంది పిల్లలకు స్నాక్స్, అంధ కళాకారులకు నిత్యావసర సరుకులను సిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థ, మదర్స్ హెల్పింగ్ సొసైటీల సహకారంతో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ డబ్ల్యూయజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ జేసీఐ గ్రీన్ సిటీ సేవలు అభినందనీయమన్నారు. ఆ సంస్థ ప్రెసిడెంట్ మణిశర్మ, కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ సెనేటర్ పాలిశెట్టి మధుబాబు, ఐపీపీ సాయిబాబా, కుప్పిలి చిత్రలేఖన ఉపాధ్యాయులు ఉర్జం రవితేజ్, వారణాసి వెంకటలక్ష్మి, జాడ సాయి, సుప్రజా రౌత్, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యుడు పాడుగు చరణ్, జేసీఐ గ్రీన్ సిటీ సభ్యులు డాక్టర్ పైడి ప్రదీప్, ఉష, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలకు పేర్లు నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో నిశ్చల

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు అర్హులైన అందరూ పేర్లను సంబంధిత సచివాలయంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కె.నిశ్చల అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల పీడీలు, సచివాలయాల ఉద్యోగులతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చేనెల రెండో తేదీ నుంచి సచివాలయం పరిధిలో వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఆటలు ఆడే మైదానంలో మౌలిక సదుపాయలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి , ఎంఈఓలు అరసాడ రవి, ముల్లు శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రోగ్రామర్స్ పాత్ర కీలకం


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ శివశంకర్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని ఎల్‌ఐసీ కార్యాలయం సమీపంలో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ ప్రోగ్రామర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక రంగంలో ప్రోగ్రామర్స్ పాత్ర చాలా కీలకమైనదని చెప్పారు. ముఖ్యంగా ఐటీ రంగంలో వీరి పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. కళాశాలలో అందించే కోడింగ్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి ఎల్.ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రోగ్రామర్ అనేది విద్యార్థి తెలివితేటలను బయటపెడుతుందన్నారు. ఇటీవల మన ఇస్రో నిర్వహించిన చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1, ఇతర అంతరిక్ష రంగంలో ప్రోగ్రామర్స్ పాత్ర చాలా కీలకమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు


కబడ్డీ ఆడుతున్న బాలికలు

సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మండల స్థాయిలో పలు క్రీడలలో ఎంపిక పోటీలను నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో భాగంగా సారవకోట, అలుదు, చిన్నకిట్టాలపాడు, బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, సవరబొంతు ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, బద్రి ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులు 130 మంది హాజరయ్యారు. వీరికి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలలో నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రామరాజు తెలిపారు. ఒక్కొక్క ఆట నుంచి 12 మంది చొప్పున ఎంపిక చేస్తామని, వీరిలో 14 , 15 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు రెండు గ్రూపులుగా ఉంటారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వనజాక్షి, శంకర నారాయణ, రమణమూర్తితదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు


క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కొత్తూరు: మండలంలోని కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ భాష ఆవశ్యకతపై హెచ్‌ఎం గొర్లె తిరుమలరావు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 తేదీన జాతీయ హిందీ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు బత్తుల వినీల, బోనెల కిరణ్ వంద ప్రశ్నలతో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో దీప్తికశ్రీ, రుషితరణ్ టీమ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుదమ తిరుమలరావు, నిర్మలాదేవి, వెంకటభాస్కరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నూతన పింఛన్లు పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పింఛన్లను అందజేస్తున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు


ఎచ్చెర్ల: పెద్దలింగాలవలసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న అప్పలనాయుడు


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి


ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో పింఛన్లు అందుకున్న వారితో మాజీ ఎంపీపీ జనార్దనరెడ్డి


జి.సిగడాం: వాండ్రంగిలో పింఛన్లను అందజేస్తున్న నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలో సీబీ రోడ్డు సచివాలయం పరిధిలో నూతనంగా మంజూరైన 11 పింఛన్లను బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ డబ్బులను ఒకటో తేదీ ఉదయం 6 గంటలకే అవ్వాతాతలకు అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకుచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ హయాంలో పింఛన్ కావాలంటే ముందు టీడీపీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేకుండా అర్హత ఉంటే చాలు వలంటీర్లు ఇళ్ల వద్దకు వచ్చి దరఖాస్తు చేయించి, పైసా ఖర్చు లేకుండా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ హయాంలో దోపిడీ వ్యవస్థను...వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించి, సీఎం జగన్‌కు, మంత్రి ధర్మాన ప్రసాదరావుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపారావు స్వామి, కర్నేన హరి, చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దలింగాలవలసలో

ఎచ్చెర్ల: పెద్దలింగాలవలస గ్రామానికి చెందిన 23 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని వైఎస్సార్‌సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేరువ చేస్తోందన్నారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధీర్, పెద్ద దాలినాయుడు, పంచాయతీ కార్యదర్శి మడ్డి రమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కల్యాణి, సచివాలయం కన్వీనర్ బి.ఈశ్వరరావు, జగ్గారావు, గురునాయుడు, ఇప్పిలి కృష్ణ, రాము, సూర్యనారాయణ, నాగరాజు, శ్రీనివాసరావు ఉన్నారు.

బొంతుపేటలో..

లావేరు మండలం బొంతుపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ నూతన ఫింఛన్లు పంపిణీ చేపట్టారు. అలాగే వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ బొంతు యల్లంనాయుడు నూతన పింఛన్లు పంపిణీ చేయగా వెల్ఫేర్ అసిస్టెంట్ సంతోష్, వార్డు సభ్యులు పిన్నింటి సత్యం, వావిల్ల రామారావు, పి.దాలినాయుడు, శంబన గొల్ల ఉన్నానరు.

ఫరీదుపేట, కుప్పిలిలో..

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామ సచివాలయం పరిధిలో 13, కుప్పిలి గ్రామ సచివాలయం పరిధిలో 17 కొత్త పింఛన్లను లబ్ధిదారులకు నాయకులు బుధవారం అందజేశారు. ఫరీదుపేటలో పింఛన్లు అందజేసిన ఎంపీపీ మొదలవలస చిరంజీవి మాట్లాడుతూ.. ఎటువంటి రాజకీయం, వర్గం, కులం, మతం చూడకుండా అర్హులకు పింఛన్లు అందజేశామన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు బల్లాడ వెంకట అప్పారావురెడ్డి, బగ్గు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వాండ్రంగిలో..

జి.సిగడాం: వాండ్రంగి గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కొత్త పింఛన్లను మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు బూరాడ వెంకటరమణ, సర్పంచ్ సాకేటి నాగరాజు పంపిణీ చేశారు. అర్హులందరికీ సంక్షేమాన్ని చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు బూరాడ శ్రీదేవి, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా


ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న మురళీకృష్ణ

జి.సిగడాం: గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాలను బూత్ లెవల్ అధికారులు పక్కాగా సిద్ధం చేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గం ఎన్నికల రిట్నరింగ్ అధికారి మురళీకృష్ణ, మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన బీఎల్‌వోలు తయారు చేసిన జాబితాలను బుధవారం తనిఖీ చేశారు. మరణించిన వారి ఓట్ల తొలగింపు, చేర్పులపై ఆరా తీశారు. ఓటర్ల నుంచి అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కారం చేయాలన్నారు. బూత్‌లెవల్ అధికారులు భూపతి నర్సింగరావు, స్వాతి తదితరులున్నారు.

సచివాలయం సందర్శన


సచివాలయ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఈడీ గడ్డెమ్మ

గార: ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్.గడ్డెమ్మ అన్నారు. శ్రీకూర్మం సచివాలయాన్ని బుధవారం సందర్శించారు. వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు, వైఎస్సార్ కాపు నేస్తం లబ్ధిదారుల ఎంపికపై తీసుకుంటున్న చర్యలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పథకం అందకపోవడంపై తగిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసే లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు.

సందడిగా క్రీడాకారుల ఎంపిక పోటీలు


క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడాకారుల ఎంపికలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. పోటీలను స్థానిక సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు ప్రారంభించారు. మండలంలోని 19 ఉన్నత పాఠశాల నుంచి 14 నుంచి 17 ఏళ్ల మధ్య వయస్సు క్రీడాకారులు 442 మంది హాజరయ్యారు. తొమ్మిది క్రీడాంశాల్లో క్రీడాకారులను ప్రతిభ ఆధారంగా కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మాడుగుల జగదీష్, మండల క్రీడాధికారి సాధు శ్రీనివాసరావు, జిల్లా పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడు మొజ్జాడ వెంకటరమణ, నియోజకవర్గ ఇన్‌చార్జి సూరిబాబు పాల్గొన్నారు.

18 నుంచి సాహిత్య గణపతి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని ఉపనిషన్మందిరం, మహతి సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి సాహిత్య గణపతి నవరాత్రి ఉత్సవాలు ఉపనిషన్మందిరంలో నిర్వహించనున్నట్లు మందిరం అధ్యక్ష, కార్యదర్శులు గుమ్మ నగేష్, వి.కామేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న శమంతకోపాఖ్యానం, 19న సాహిత్య గణపతి, 20న పారిజాతాపహరణ సౌరభం, 22న ప్రవరుని వ్యక్తిత్వ వికాశం, 23న ఆముక్త మాల్యద ప్రకృతి వర్ణనలు, 24న బిల్హణీయం, 25న హరవిలాసమ్ కవితా మనోహరం, 26న గురజాడ ముత్యాల సరాలపై సాహిత్య ఉపన్యాసాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలు ప్రతీరోజు సాయంత్రం 6 గంటల నుంచి జరుగుతాయన్నారు.

విద్యాసామగ్రి అందజేత

పొందూరు: మండలంలోని తోలాపి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో 200 మంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు బుధవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. తోలాపి, ఖాజీపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభిస్తున్న 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, అట్టలు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి శ్రీకాకుళం జోన్ కన్వీనర్ పప్పల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.